# ప్రశంస

## కళాప్రపూర్ణ శ్రీతుమ్మల సీతారామమూర్తి

ఆశలగూల్చు నింద్యముల, నన్వహమున్ గురు ధర్మరక్షణా.
వేశము దాల్చు, సత్య పదవీ నదవీయసియైన వాణికిన్
గోశముగా దనర్చు, బుధగోష్ఠికివార్చు, నెలర్చుగైతకున్
రోశయ, శాంతిసౌఖ్య రుచిరుండగుగాక యితండు నిచ్చలున్.

తెలుగు నేర్పు నేమ దిట్టల మనువార
లడలుచుంద్రు రోశయాఖ్యుగదియ,
గలడె యింగిలీసు కఱపెడి యాచార్య
సముదయమున నిట్టి సవ్యసాచి;